


# న్యూస్ తెలంగాణ

సమగ్ర తెలుగు దిన పత్రిక

www.newstelangana.in    Follow us on:



హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రసారమవుతున్న "న్యూస్ తెలంగాణ" నందు పనిచేయుటకు జిల్లాల వారీగా నియోజకవర్గాల వారీగా అర్హత, అనుభవం ఉన్న రిపోర్టర్లు కావలెను

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత

ఆశక్తి కలవారు సంప్రదించగలరు
ఇంటర్వ్యూలు జరుగుచున్నవి

News తెలంగాణ TV  న్యూస్ తెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక
H.O. : 2-3-720/1/A/5, 3rd Floor, Zinda Tilismath Road, Ganga nagar, Amber Pet, Hyderabad-500013
: 9063286369,7993110686,



సంపుటి : 7 | సంచిక :323 | శనివారం , ఏప్రిల్ 25 2025 | ఎడిటర్ : సాయి మనోహార్ | పేజీలు : 10 | వెల : 3/-

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahaboob Nagar, Nizamabad, Rajanna Sirisilla.


# రణం తప్పదా....

## కేంద్ర నిర్ణయానికి సంపూర్ణ మద్దతు

### - ప్రధాని మోడీతో సిఎం చంద్రబాబు


**న్యూఢిల్లీ,**ఏప్రిల్, 25:( :



పహల్గాం దుర్ఘటననేపథ్యంలో కేంద్రం తీసుకు నే ఎటువంటి చర్యలకైనా తమ మద్దతు ఉంటు ందని, దీనికి కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అన్నారు. శు క్రవారం ఆయన ప్రధాని మోడీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మే 2వ తేదీన ఏపి రాజధాని అమరావతి పునర్నిర్మాణం పనులకు శంఖు స్థాపన కార్యక్రమం జరగనుంది.. ఈ శంఖు స్థాపన చేసేందుకు రావాలని ప్రధానికి సీఎం చంద్రబాబు ఆహ్వానం పలికారు. గత బడ్జెట్ సమావేశాల్లో ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం కోసం 15 వేల కోట్ల రూపాయలు సమకూర్చనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కాగా, లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నా రు. వివిధ మంత్రిత్వ శాఖల ద్వారా అమరావతి పునర్ నిర్మాణానికి తోడ్పాటు-ను అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో సీఎం చంద్రబాబు భేటీ- ముగిసింది. ఇరువురు మధ్య సుమారు గంట పాటు- కీలక చర్చలు జరిగాయి. పెహల్గామ్ ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చ కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు, నిర్ణయాలకు ఏపీ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ప్రధానికి సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు.

## భారత్ పాకిస్థాన్... ఎవరి బలం ఎంత?





**పహల్గామ్ దాడితో భారత్, పాక్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి**

**గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదికలో ఆసక్తికర అంశాలు**

**ఆయుధ సంపత్తిలో పాక్ పై భారత్ దే పైచేయి**

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి నిలిచింది. 26 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులను, వారి మూలాలను నిర్మూలించేందుకు భారత్ సైనిక చర్యకు దిగే అవకాశాలు కూడా ఉన్నాయి అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో... ప్రపంచ దేశాల సైనిక శక్తిని అంచనా వేసే గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదిక, భారత్ మరియు పాకిస్థాన్ దేశాల మధ్య సైనిక సామర్థ్యంలో ఉన్న వ్యత్యాసాలను స్పష్టంగా వెల్లడించింది.

## పాక్ పౌరుల జాబితా పంపండి

- రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు



ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు.

**భద్రతా బలగాల అతి పెద్ద ఆపరేషన్...**

## మావోయిస్టుల సంచలన లేఖ

- మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేశ్ పేరిట ప్రకటన విడుదల
- కర్రెగుట్టలో కొనసాగుతున్న కూంబింగ్ ఆపేయాలని విజ్ఞప్తి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు రావాలన్న రూపేశ్



2లో

## మోదీ, చంద్రబాబు నాయకత్వంలో మరింత అభివృద్ధి

**పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్**

**సొంత నియోజకవర్గంపై పవన్ కల్యాణ్ దృష్టి**

**30 పడకల ఆసుపత్రిని మరింత అప్ గ్రేడ్**

పిఠాపురం ఏప్రిల్, 25:(

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, పిఠాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచుతూ చేపట్టిన నిర్మాణ పనులకు ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా హాజరయ్యారు.



## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్



**శ్రీనగర్,**ఏప్రిల్, 25:: పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవా దాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత





## రేవంత్ రెడ్డి శాంతి ర్యాలీ....

### పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ

2లో

- జమ్మూకశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిరసన
- తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజా వద్ద శాంతి ర్యాలీ
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ

## సీఐడీ కస్టడీకి మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు



బాలీవుడ్ నటి కాదంబరి జత్వానీని వేధింపులకు గురిచేసిన కేసులో మాజీ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులును పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా ఉన్న పీఎస్ఆర్ ను తమ కస్టడీకి అప్పగించాలంటూ సీఐడీ అధికారులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సీఐడీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ పై కోర్టు సానుకూలంగా స్పందించింది. పీఎస్ఆర్ ను మూడు రోజుల కస్టడీకి అప్పగిస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు కస్టడీకి అనుమతించింది.పీఎస్ఆర్ ను సీఐడీ అధికారులు మంగళవారం అరెస్ట్ చేసి బుధవారం ఉదయం విజయవాడ కోర్టులో ప్రవేశపెట్టారు. నటి వేధింపుల కేసులో పీఎస్ఆర్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. పీఎస్ఆర్ ఆంజనేయులును రిమాండ్‌కు ఇవ్వాలని సీఐడీ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. ముంబై నటి వేధింపుల కేసులో సాక్ష్యాలు తారుమారు చేసేందుకు పీఎస్ఆర్ ప్రయత్నించారని కోర్టుకు తెలిపారు. నటి వేధింపుల వెనుక ప్రణాళిక అంతా పీఆర్ఎస్ దే అని విశాల్ గున్నీ వాంగ్మూలం ఇచ్చారని తెలిపారు. విశాల్ గున్నీతోపాటు నాటి విజయవాడ సీపీ కాంతిరాణాను సీఎంఓకు పీఎస్ఆర్ పిలిపించారని ముంబై నటిపై తప్పుడు కేసు పెట్టి 42 రోజులు జైలులో ఉంచారని చెప్పారు. దీనిపై గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందని కోర్టుకు వివరణ ఇచ్చారు.

# మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

**ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**

**మైనారిటీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన గత ప్రభుత్వం**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**ఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ను ప్రారంభించిన మంత్రి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్**



రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ సమావేశపు భవనంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనారిటీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియకు సంబంధించి ఆన్లైన్ బెనిఫిషియరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం( ఓబిఎంఎంఎస్ ) వెబ్ సైట్ ను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తో కలిసి మంత్రి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి వరకు, దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రుల సారధ్యంలో రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. వేలాది మసీదులు, దర్గాలు, కబరస్థాన్లు, చర్చిలు తదితర మైనారిటీ ప్రాధాన్యత నిర్మాణాలకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన ఘనత తమదేనని పేర్కొన్నారు.గతంలో తమ ప్రభుత్వం మంజూరు చేసిన మైనారిటీ సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా ఐదేళ్ల గత ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య ధోరణితో మైనారిటీలను చిన్నచూపు చూసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము ఇచ్చిన హామీల మేరకు మైనారిటీల సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా కార్యాచరణతో కూడిన చర్యలను చేపట్టడం జరిగిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్లు, పాస్టర్లకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం చెల్లింపులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసి వారి వారి బ్యాంకు ఖాతాల్లో ఆన్లైన్ ద్వారా నేరుగా జమ చేసినామని, మైనార్టీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసిందే తప్ప, వారి సంక్షేమం కోసం పైసా విదిల్చలేదని మంత్రి ధ్వజమెత్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మైనార్టీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాలను కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్లో రూ. 169.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇన్దుకు దాదాపు సమానంగా రూ. 173.02 కోర్టు బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, మొత్తం రూ.342.52 కోట్లు అర్హులైన మైనారిటీల స్వయం ఉపాధికి ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ మరియు ఉపాధి కోసం అదనంగా మరో రూ. 24 కోట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అర్హులైన వారంతా ఆర్థిక అభివృద్ధి సాధన కోసం ఉపాధి రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

### ఓబిఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోండి

**- మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్**

మైనారిటీల స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రుణ సౌకర్యాన్ని పొందేందుకు ఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ను ఉపయోగించుకొని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ మే 25 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. మండల స్థాయి, పురపాలక స్థాయి స్క్రీనింగ్, సెలక్షన్ కమిటీలు ఎంపిక చేసిన తర్వాత సదరు బ్యాంకుల్లో లబ్ధిదారుడికి రెండు బ్యాంక్ ఖాతాలు, నాన్ ఆపరేటివ్ ఎస్ బి అకౌంటు, జీరో బ్యాలెన్స్ లోన్ అకౌంట్ తెరువపడతాయని అన్నారు. జిల్లాల వారీగా ఆయా జిల్లాల కలెక్టర్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన అనంతరం రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్లు రుణాలు విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రుణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాక వాటికి జియో ట్యాగింగ్ కూడా చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏ ఒక్కరికి రుణం మంజూరు చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 20,833 మందికి స్వయం ఉపాధి రుణాలు ఇస్తున్నామని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ముస్తాక్ అహ్మద్ కోరారు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం ఈ అభివృద్ధి ప్రస్థానంలో ఒక భాగమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం" అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.పిఠాపురంలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి స్థాయిని పెంచుతున్నామని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి శాంతి ర్యాలీ....

## పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా హైదరాబాద్‌లో శాంతి ర్యాలీ జరిగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని పీపుల్స్ ప్లాజా వద్ద నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు రాష్ట్ర మంత్రులతో పాటు మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఈ ర్యాలీలో పాల్గొని ఉగ్రవాద చర్యలను ఖండించారు.ఈ శాంతి ప్రదర్శన పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమై ట్యాంక్‌బండ్‌పై ఉన్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో బాధితులకు సంఘీభావం తెలపాలని, ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ఢిల్లీలో ఏఐసీసీ ముఖ్య నేతలు సమావేశమై చర్చించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో, డివిజన్ కేంద్రాల్లో శాంతియుత నిరసనలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఇచ్చిన పిలుపులో భాగంగానే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ శాంతి ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. కాగా, ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం వద్ద కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు జాతీయ నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు.

# రణం తప్పదా ...

(మొదటి పేజీ తరువాయి)

ఈ నివేదిక ప్రకారం, ప్రపంచ సైనిక శక్తి ర్యాంకింగ్స్‌లో భారత్ నాలుగో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ పన్నెండో స్థానంలో నిలిచింది. ఇరు దేశాల మధ్య మానవ వనరులు, వైమానిక, భూతల, నౌకాదళ బలాల్లో గణనీయమైన తేడాలు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్ 2025 నివేదిక ప్రకారం, భారత్ పవర్ ఇండెక్స్ స్కోరు 0.1184 కాగా, పాకిస్థాన్ స్కోరు 0.2513గా నమోదైంది. తక్కువ స్కోరు అధిక సైనిక సామర్థ్యాన్ని సూచిస్తుంది.

**మానవ వనరులు**

సైనిక సిబ్బంది విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. సుమారు 140 కోట్ల జనాభా కలిగిన భారత్‌లో 14,55,550 మంది క్రియాశీలక సైనికులు ఉండగా, 11,55,000 మంది రిజర్వ్ సిబ్బంది, 25,27,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నాయి. మరోవైపు, దాదాపు 25 కోట్ల జనాభా కలిగిన పాకిస్థాన్‌లో 6,54,000 మంది క్రియాశీలక సైనికులు, 5,50,000 మంది రిజర్వ్ సిబ్బంది, 5,00,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

**వైమానిక దళ బలాబలాలు**

వైమానిక శక్తిలోనూ భారత్ గణనీయమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. భారత్ వద్ద మొత్తం 2,229 విమానాలు ఉండగా, పాకిస్థాన్ వద్ద 1,399 విమానాలు ఉన్నాయి. కీలకమైన యుద్ధ విమానాల సంఖ్యలో భారత్ (513)... పాకిస్థాన్ (328) కంటే ముందుంది. అలాగే, భారత్ వద్ద 80 ఎటాక్ హెలికాప్టర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద 57 ఉన్నాయని నివేదిక తెలిపింది.

**భూతల సైనిక శక్తి**

భూతల దళాల సామర్థ్యాన్ని పరిశీలిస్తే, భారత్ వద్ద 4,201 యుద్ధ ట్యాంకులు ఉండగా, పాకిస్థాన్ వద్ద 2,627 ట్యాంకులు ఉన్నాయి. ఆర్మర్డ్ వాహనాల సంఖ్యలో భారత్ (1,48,594)... పాకిస్థాన్ (17,516) కన్నా చాలా ముందుంది. అయితే, మొబైల్ రాకెట్ వ్యవస్థల విషయంలో పాకిస్థాన్ (600)... భారత్ (264) కంటే ఎక్కువ సంఖ్యను కలిగి ఉన్నట్లు గణాంకాలు చూపుతున్నాయి.

**నౌకాదళ సామర్థ్యం**

నౌకాదళ బలం విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యాన్ని



కలిగి ఉంది. భారత్ వద్ద మొత్తం 293 నౌకాదళ ఆస్తులు (%ఖుంంవ్ం%) ఉండగా, పాకిస్థాన్ వద్ద 121 ఉన్నాయి. ముఖ్యంగా, భారత్ రెండు విమాన వాహక నౌకలను (%ూఱతీషతీుబ్ ఙుతీతీఱవతీం%) కలిగి ఉండగా, పాకిస్థాన్ వద్ద ఒక్కటి కూడా లేదు. జలాంతర్గాముల (%ూబఎఝుతీఱఅవం%) సంఖ్యలో భారత్ (18) పాకిస్థాన్ (8) కన్నా ముందుంది. అలాగే, భారత్ వద్ద 13 డిస్ట్రాయర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద అవి లేవని నివేదిక వెల్లడించింది.

**రక్షణ బడ్జెట్ వ్యత్యాసం**

రక్షణ రంగంపై చేసే ఖర్చులో ఇరు దేశాల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. భారత్ వార్షిక రక్షణ బడ్జెట్ సుమారు 75 బిలియన్ డాలర్లు కాగా, పాకిస్థాన్ రక్షణ బడ్జెట్ 7.64 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ గణాంకాలు సైనిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో వనరుల లభ్యతలో ఉన్న తేడాను సూచిస్తున్నాయి.

# పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ–వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు– మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు– జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

# విజయవాడలో జనసేన మానవహారం



జమ్ముకశ్మీర్‌లో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు చంపడం అత్యంత దుర్మార్గమని ఏపీ పౌర సరఫరాలశాఖ మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ– ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ జనసేన ఆధ్వర్యంలో విజయవాడలోని పాత బస్టాండ్ కూడలి వద్ద నిర్వహించిన మానవహారంలో మాజీ మంత్రి సామినేని ఉదయభానుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపు మేరకు మూడు రోజుల పాటు– నిరసన కార్యక్రమాలు చేపట్టామని మనోహర్ చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు తామంతా అండగా ఉంటామన్నారు. ఎంతటి బాధ ఉన్నా ఇలాంటి ఘటనలు జరిగిన సమయంలో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కావలిలో జనసేన నేత మధుసూదన రావు భౌతికకాయాన్ని చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారని నాదెండ్ల పేర్కొన్నారు. జరిగిన దుర్ఘటన గురించి ఆయన భార్య చెబుతుంటే కన్నీరు ఆగలేదన్నారు. ఈ సమయంలో భారత పౌరులంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అండగా నిలవాలన్నారు. జనసేన పక్షాన కొవ్వొత్తుల ర్యాలీ, మౌన దీక్షలు, ఇవాళ మానవహారం నిర్వహించామని మనోహర్ వెల్లడించారు. ఇలాంటి సమయంలో రాజకీయాలు, కుల, మతాలు చూడవద్దని, భారతీయులుగా మనవాళ్లకు అండగా నిలవాలని చెప్పారు. బాధిత కుటుంబాలకు జనసేన పక్షాన కూడా సాయం చేసే ఆలోచనలో ఉన్నట్లు– తెలిపారు.

# నేడు శ్రీకాకుళంలో చంద్రబాబు పర్యటన

శ్రీకాకుళం జిల్లాలో సీఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో 'మత్స్యకారులకు చేయూత' కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సముద్రంలో వేటకు విరామం సమయంలో మత్స్యకార కుటు–ంబాలకు ఆర్థిక సాయం కింద రూ. 20వేలు చొప్పున అందించనున్నారు. దీని ద్వారా 1,29,178 కుటు–ంబాలకు లబ్ధి చేకూరనుంది. ఈ మేరకు ప్రభుత్వం రూ.258 కోట్లు– ఖర్చు చేయనుంది. మధ్యాహ్నం 12.10 గంటలకు సీఎం చంద్రబాబు బుడగట్లపాలెంలోని అమ్మవారిని దర్శనం చేసుకుంటారు. అనంతరం మత్స్యకారులతో ముచ్చటిస్తారు. ఆ తర్వాత 1.50గంటలకు గ్రామంలో ఏర్పాటు– చేసిన ప్రజావేదిక సభకు చేరుకొని మత్స్యకారుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఎచ్చెర్ల నియోజకవర్గంలోని 500 మంది కూటమి కార్యకర్తలతో సమావేశమవుతారు.

# భద్రతా బలగాల అతి పెద్ద ఆపరేషన్...

## మావోయిస్టుల సంచలన లేఖ

మావోయిస్టుల నుంచి సంచలన లేఖ విడుదలైంది. తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో కొనసాగుతున్న కూంబింగ్‌ను వెంటనే నిలిపివేయాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు బస్తర్ ఇన్‌ఛార్జ్ రూపేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లోని దట్టమైన అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. కర్రెగట్ట, నాడ్‌పల్లి, పూజారి కాంకేర్ అటవీ ప్రాంతాల్లోని 'మావోయిస్టు బెటాలియన్ నెం.1' స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ కొనసాగుతోంది.ఈ స్థావరంలోనే మావోయిస్టు కేంద్ర కమిటీ నేతలు, కీలక కమాండర్లు ఉన్నట్టు భద్రత బలగాలు భావిస్తున్నాయి. దాదాపు 10 వేల మంది సుశిక్షితులైన కమాండోలు ఈ స్థావరం దిశగా దూసుకుపోతున్నారు. మావోయిస్టులను ఏరిపారేసే కార్యాచరణలో చరిత్రలోనే ఇది అతి పెద్ద ఆపరేషన్ అని కేంద్రం చెబుతోంది.

# జగన్ హయాం కన్నా మిన్నగా అప్పులు: మాజీమంత్రి పేర్ని నాని విమర్శలు

25:: కూటమి ప్రభుత్వానికి బిల్డప్ ఎక్కువ.. బిజినెస్ తక్కువ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. ఎన్నికల ముందు సీఎం చంద్రబాబు ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చారు.. గత జగన్ ప్రభుత్వం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ప్రచారం చేశారు.. కలెక్టర్ కార్యాలయాలు కూడా తనఖా పెట్టి అప్పులు చేస్తున్నారని నానా యాగీ చేశారు.. ఇప్పుడు, చంద్రబాబును జాకీలు పెట్టి లేపారు.. ప్రపంచ ఆర్థిక వేత్తలకు కూడా చంద్రబాబు పాఠాలు చెబుతారని చెప్పారు.. చంద్రబాబును సీఎంని చేస్తే ఆయన సంపద

తెలిపారు. ఇక, కూటమి ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా అప్పులు చేస్తున్నారని వైసీపీ నేత పేర్నినాని తెలిపారు. మంత్రిగా ఎవరున్నా పద్ధతి ప్రకారం అప్పులు తీసుకుంటారు.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇంత బరితెగించి అప్పులు చేయటం లేదు.. బిల్డపు బాబాయ్ చంద్రబాబు, చిన్న బిల్డప్ బాబాయ్ పవన్ కళ్యాణ్ ఎన్నో కథలు చెప్పారు.. అప్పులు చేయకుండా సంపద సృష్టిస్తానని చెప్తారు.. రాష్ట్రం అంటే అమరావతి మాత్రమే అన్నట్లు–గా లక్ష కోట్లు– ఖర్చు చేస్తున్నారు.. తగుదునమ్మా అన్నట్లు–గా మరో 44 వేల ఎకరాలు భూములు తీసుకుంటు–న్నారు.. అసలు రాష్ట్రాన్ని ఏం

తిరుగుతున్నారు.. డిప్యూటీ– సీఎం విమానాలు, హెలిక్రాప్టర్లలో తిరుగుతున్నారంటూ పేర్నినాని మండిపడ్డారు. ఇక, జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు 3.32 లక్షల కోట్లు– అని మాజీ మంత్రి పేర్నినాని అన్నారు. సీఎంగా చంద్రబాబు, డిప్యూటీ– సీఎం ఆధ్వర్యంలో ఏర్పా–టైన ప్రభుత్వం సరాసరి అప్పులు 1.03 లక్షల కోట్లు– చేసింద న్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పు 40 వేల కోట్లు–.. జగన్ తెచ్చిన అప్పుల్లో 2.70 లక్షల కోట్లు– డీబీటీ–ల ద్వారా ప్రజలకు ఇచ్చారు.. జగన్ చేసిన అప్పులకు లెక్కుంది.. ఏడాది కూడా తిరక్కముందే 1.47 లక్షల కోట్లు అప్పులు చేసి

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

**బెంగళూరు**: : ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూ రులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదా బాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు– భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003–2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు– మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు– కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990–1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు– (1994–2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి.

న్యూస్ తెలంగాణ
శనివారం , ఏప్రిల్ 25 2025
సమగ్ర తెలుగు దిన పత్రిక
LOCAL NEWS



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**- ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, 25 ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ)** భద్రాచలం నియోజకవర్గం, వాజేడు మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో 33 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. మండల ంలోని 33 కుటుంబాలకు 33,03,828 రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల అధికారులు మరియు మండల నాయకులు సమన్వయంతో లబ్ధి దారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ కార్డులు అందచేసిన కొండబాల కరుణాకర్



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) ఏప్రిల్ 25**

ఖమ్మం నియోజకవర్గం రుద్రంకోట , పుట్టకోటకు చెందిన సభ్యత్వ కార్డులను శుక్రవారం జిల్లా అడహక్ కమిటి సభ్యులు కొండబాల కరుణాకర్ రిఫరల్ మీద చేసిన వాటిని పసుపులేటి క్రిష్ణయ్యకు కు అందచేయటం జరిగింది ఈ కార్యక్రమంలో , నాయకులు పాలడుగు క్రిష్ణప్రసాద్ , మల్లెంపాటి లహరిన్ దొడ్డా క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు

# సతీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) ఏప్రిల్ 25** శుక్రవారం ఎదులాపురం మున్సిపాలిటీ, కార్తికేయ టౌన్షిప్ నందు ఖమ్మం జిల్లా కళాకారుల సంఘం కార్యదర్శి ఆరెంపుల.సతీష్ ఇటీవల ఖమ్మం రూరల్ మండల చింతపల్లి దగ్గర యాక్సిడెంట్ కు గురై ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ నాయకులు నారపొంగు.కోటేశ్వరరావు,టేకుమట్ల.శ్రీనివాస్,ఆంజనేయులు,సిద్దు,వేణు,వినయ్ ు,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ నల్ల రిబ్బన్లు ధరించి నమాజ్ చేసిన ముస్లింలు

**కేసముద్రం,ఏప్రిల్ 25, న్యూస్ తెలంగాణ:**



కేసముద్రం మున్సిపాలిటీలో శు క్రవారం పహల్గామ్ టెర్రరిస్టులు సృష్టించిన నరమేధంలో 26 మంది అసువులు బాసిన నేపథ్యంలో జమ్మూ నమాజ్ లో ముస్లింలంతా నల్ల రిబ్బన్లు ధరించి నమాజ్ చేసి ఉగ్రదాడికి ఈ విధంగా నిరసనగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మజీద్ ఏ రెహమాన్యా కమిటీ అధ్యక్షులు ఎండి రఫీ ఖాన్,మైనారిటీ మత పెద్దలు ఎండి రజాక్,షేక్ హాశమ్,షేక్ అమీర్,ఎండి నైమొద్దీన,ఎండి షబ్బీర్,షేక్ ముజ్జు,ఎండి రషీద్,ఎండి నవాజ్,ఎండి నూరి, ఎండి నయీం,షేక్ హాఫీజ్,షేక్ ఇమ్రాన్,షేక్ షబ్బు,ఎండి గౌస్,ఎండి నజీర్ తదితరులు ఉన్నారు.

# భూ భారతి చట్టం- రైతులకు చుట్టం

**ఎమ్మెల్యే డా"భూక్య మురళి నాయక్**

**రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనిచేయాలి. అది దిశగా కలెక్టర్ చర్యాలు తీసుకోవాలి**

**ఎమ్మెల్యే మురళి నాయక్**

**సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం 2025**

**రైతుల తో పాటు,ప్రతి ఒక్కరూ భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**







**కేసముద్రం,ఏప్రిల్ 25, న్యూస్ తెలంగాణ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి-చట్టం 2025,అవగాహన సదస్సు శు క్రవారం కేసముద్రం మండల కేంద్రం రైతువేదికలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి,పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ...ధరణి కంటే మెరుగైన చట్టం భూభారతి చట్టం అని దీని ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం లభించిందని అన్నారు. 1971లో ఆర్ఆర్ చట్టం, 2020 లో ధరణి, ఇప్పుడు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభిస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు పది లక్షల సదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి భూభారతి చట్టం ద్వారా మార్గం సులువు అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బి ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు.ఆన్లైన్ దరఖాస్తు, ఆన్లైన్లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్ కి సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి సేవలు అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం 2025,ప్రవేశపెట్టిందని ప్రజల సౌకర్యార్థం అనేక మార్పులు చేర్పులు చిన్న చిన్న పొరపాట్లను సరిచేసుకునే అవకాశం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో భూ సమస్యను గుర్తించి సంబంధిత తహసిల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ,కలెక్టర్, కమిషనర్ తదితర స్థాయిల్లో సమయానుకూలంగా సమస్యను పరిష్కరించడం కోసం జరుగుతుందని అన్నారు.ఈ చట్టంపై ప్రతి ఒక రైతు వివరాలు అడిగి తెలుసు కోవాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి మాట్లాడుతూ ఉదాహరణకు గత ధరణి కాలంలో చిన్న సమస్య పరిష్కరించడం కోసం అనేక ఇబ్బందులు ఏర్పడేవని కోర్టు వరకు వెళ్లి వారి ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు నడుచుకొనేవారని, ఇప్పుడు నాథన్ చట్టం ద్వారా సమస్య సులభంగా పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల,ఏడి సర్వే ల్యాండ్,ఏ. నరసింహమూర్తి,స్థానిక తహసిల్దార్ రాగం ఎర్రయ్య,మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, ఏ డి ఏ శ్రీనివాస్ ఎంపీడీవో క్రాంతి,ఏవో బి.వెంకన్న,మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, బండారు వెంకన్న,కదిర సురేందర్ సంబంధిత అధికారులు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రైతుల బాధలను తీరుస్తుంది: పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) ఏప్రిల్ 25** భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని రైతుల భూములకు సంబంధించి దీర్ఘకాలంగా ఉన్న బాధలను, సమస్యలను తీరుస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన కొనిజర్ల మండల కేంద్రంలో మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రతాభావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, ఆర్వోఆర్ మార్పులు, చేర్పులు సాదాబైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని ఆయన అన్నారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులే గ్రామాల్లోని ప్రజల వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరించే వేదిక భూభారతి అన్నారు. భవిష్యత్తులో భూములకు సంబంధించిన సర్వేలు చేసి భూముల కొలతలు హద్దులు, భూముల వివరాలను ఒకే పుస్తకంలో ఉండేలా ఆధార్ తరహాలో భూదార్ ను ప్రభుత్వం రూపొందించనున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా రైతుల భూములకు సంబంధించిన సమస్యలు సత్వరమే పరిష్కరించబడతాయన్నారు.



# ఆటోమోటివ్ పరిశోధన కోసం గీతంలో అత్యాధునిక ఏడీఏఎస్ ప్రయోగశాల

**విజయవంతంగా బహిరంగ ప్రయోగ నిర్వహణ బోధన, పరిశోధనకు ఉపయుక్తం**

**పటాన్చెరు:ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ)** హైదరాబాదులోని గీం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈఈసీఈ) అత్యాధునిక అడ్వాన్స్ డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్) ప్రయోగశాలను నెలకొల్పింది. డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి దార్శనిక నాయకత్వంలో ఈ ఆధునిక సౌకర్యాన్ని సమకూర్చుకున్నారు.ఏడీఏఎస్ ల్యాబ్ లో 77 గిగాహెడ్జ్ రాడార్ వ్యవస్థతో సహా అధునాతన స్వల్ప-శ్రేణి రాడార్లు, స్వయంప్రతిపత్తి, సెమీ-అటానమస్ వాహన సాంకేతికతల అభివృద్ధి చెందుతున్న రంగంలో పరిశోధన, ప్రయోగాలకు మద్దతు ఇచ్చే వివిధ మాడ్యూళ్లు ఉన్నాయి. శుక్రవారం ఈ రాడార్ ను ఉపయోగించి అధ్యాపకులు బహిరంగ ప్రయోగాన్ని విజయ ంవంత ంగా నిర్వహించారు. ఇది వివిధ రకాల ఆటోమోటివ్ లక్ష్యాలను సంగ్రహించి, డేటా సేకరించగా, దానిని బోధన, పరిశోధన రెండింటిలోనూ వినియో గించుకోనున్నారు. ఈ ప్రయోగశాల అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధనలో చురుకుగా పాల్గొనడానికి, పరిశోధనా పత్రాలను ప్రచురించడానికి తోడ్పడను ంది. అంతేగాక, పరిశ్రమ, ప్రభుత్వ సంస్థల సహకారంతో ఆర్థిక సౌజన్యంతో కూడిన పరిశోధన, కన్సల్టెన్సీ ప్రాజెక్టులను కొనసాగించడానికి గణనీయమైన అవకాశాలను కల్పిస్తుంది. ఈఈసీఈ విభాగంతో పాటు, ఆటోమోటివ్ ఆవి ష్కరణ కోసం కృత్రిమ మేధస్సు, లోతైన అభ్యాస పద్ధతులను వర్తి ంపజేయ డానికి వాస్తవ-ప్రపంచ డేటాను అందించడం ద్వారా ఇది కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగానికి కూడా ప్రయోజనం చేకూరుు స్తుంది.ఈ కొత్త ఏడీఏఎస్ ప్రయోగశాలతో, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఉన్నత విద్యను అందించడంలో, ఆవిష్కరణ, పరిశోధన, పరిశ్రమ సహకారాలను పెంపొందించడంలో గీతం నిబద్ధతను బలోపేతం చేస్తుందని విశ్వసిస్తున్నారు.



న్యూస్ తెలంగాణ
శనివారం , ఏప్రిల్ 25 2025
సమగ్ర తెలుగు దిన పత్రిక



# చలివేంద్రం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్

## -చలివేంద్రం ఏర్పాటు చేసిన బనిశెట్టి విజయ- వెంకటేష్ లను అభినందించిన ఎమ్మెల్యే,



**కేసముద్రం,ఏప్రిల్ 25, న్యూస్ తెలంగాణ:** పీపుల్స్ డెవలప్మెంట్ సర్వీసెస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం, కేసముద్రం మార్కెట్ బజారు లోచలివేంద్రం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ ప్రారంభోత్సవం చేశారు.పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర ్శులు బనిశెట్టి వెంకటేష్ విజయ సేవా కార్యక్రమాలు చేయడం అభినందిస్తూ ఆశీర్వాదం అందజేసి ఎండాకాలంలో ప్రజలకు,ప్రయాణికులు రైతులకు,దాహార్తి తీర్చడం కోసం మంచినీరు అందించడం అభినందనీయమని, వీరి ఆధ్వర్యంలో చాలా సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారంటూ పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని యువత ప్రతి గ్రామాల్లో ప్రతి సెంటర్లో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు ప్రయాణికులకు దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయాలని యువతకు పిలుపునిచ్చారు ఎమ్మెల్యే మురళి నాయక్,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,ఆర్టిఓ నెంబర్ రావుల మురళి,పిసిసి సభ్యులు దస్రు నాయక్,బండారు వెంకన్న,మాజీ జెడ్పిటిసి కదిరే సురేందర్,వేముల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,పోకల శ్రీనివాస్,పాస్టర్స్ పుల్లెంల శ్రీధర్ జాన్ వెస్లీ.జోసెఫ్ విక్టర్ పాల్, సరల తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ ప్రతినిధుల పర్యటన

## సదాశివపేట మండలం, సూరారం గ్రామంలో 25



## మంది విదేశీ ప్రతినిధుల పర్యటించారు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి(న్యూస్ తెలంగాణ) ఏప్రిల్ 25**

తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+ూ%) అమలు తీరును సమీక్షించేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రతినిధుల బృందం శుక్రవారం పర్యటించారు. వారి వెంట తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ సృజన, అధికారులు వున్నారు.విదేశీ ప్రతినిధుల బృందానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు స్వాగతం పలికారు. పథకానికి అనుసంధానంగా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించరూ బృందం సభ్యులు పథకానికి లబ్ధి పొందుతున్న గ్రామీణ కార్మికులతో మాట్లాడారు. ఉపాధి అవకాశాలు, వేతన చెల్లింపులు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. వారు పథకం ద్వారా గ్రామీణ జీవన విధానంలో జరిగిన మార్పులను దగ్గరగా గమనించారు.పర్యటన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు విదేశీ బృందానికి నీటి సంరక్షణ, పల్లె ప్రగతి కింద చేపడుతున్న పనులపై, సామాజిక తనిఖీ పై వివరించారు.విదేశీ ప్రతినిధులు తెలంగాణలో పథకం అమలు పద్ధతులను మెచ్చుకున్నారు. ప్రత్యేకించి, డిజిటల్ మానిటరింగ్ విధానాలు, పారదర్శక చెల్లింపుల వ్యవస్థలు, మహిళల భాగస్వామ్యం వంటి అంశాలను వారు ప్రశంసించారు. తెలంగాణలో %వీ+చీ=జు+ూ% పథకం గ్రామీణ అభివృద్ధికి ఒక ఆదర్శంగా నిలుస్తోందని వారు అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏ దేశాల్లో లేని ఈ ఉపాధి హామీ పథకం భారతదేశంలో మాత్రమే ఉన్నదని వారు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వందరోజుల పని కల్పించడ%శీ% గొప్ప విషయం అన్నారు.

అంతకుముందు ఉపాధి హామీ పథకంలో చేసిన పనులతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ పరితోష్ పంకజ్ ,అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,అడిషనల్ కమిషనర్ శేషుకుమార్,%ంజూఎ% మురళి , పిడి డిఆర్డిఏ జ్యోతి, అదనపు డి ఆర్ డి ఓ లు బాలరాజు, జంగారెడ్డి, ఎన్జీవో ప్రతినిధులు వర్షిని, పంచాయతీరాజ్ రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు నిర్వహించాలి,సి. పి. యం




**సత్తుపల్లి ఏప్రిల్ 25,న్యూస్ తెలంగాణ**:స్వతంత్రం నాటినుండి పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాపాడాలి. ఘనంగా మేడే వేడుకలు నిర్వహించాలి.స్థానిక రావి వీరవెంకయ్య భవన్లో కార్మిక సంఘాల జనరల్ బాడీ సమావేశం కోలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, కోలికపోగు సర్వేశ్వరావు లు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడలు కార్మికుల హక్కులను కాలరాచే విధంగా బిజెపి తీసుకు వచ్చిన రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని చేయాలని కార్మిక సంఘాలకు పిలుపునిచ్చారు కార్మికులు స్వతంత్ర నాటి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను లేబర్ కోడలు అమలు ద్వారా కేంద్ర బీజేపీ ప్రభుత్వం బలహీనపరుస్తుందని విమర్శించారు ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలను నూతనం గా తీసుకొచ్చే లేబర్ కోడలు కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తుందని అన్నారు కార్మికుల శ్రమను దోపిడీ చేసి యాజమాన్యాలకు లాభం చేకూర్చే పెట్టడం కోసం కార్మికుల చట్టాలన్నీ రద్దుచేసి పెట్టుబడిదారుల కు అనుకూలంగా చట్టాలను మార్చిందని వీటి ప్రభావం వల్ల రాబోయే రోజుల్లో కార్మికులు 12 గంటల నుంచి 16 గంటల వరకు పనిచేయాల్సి వస్తుందని పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేయబోతున్నారని సంఘం పెట్టుకునే హక్కు లేకుండా అన్ని యాజమాన్యానికి అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారని మేడే సందర్భంగా అన్ని కార్మికుల అడ్డాల వద్ద మేడేను ఘనంగా నిర్వహించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో, రైతు సంఘాల నాయకులు రావుల రాజబాబు, గోల్డ్ స్పాట్ యూనియన్ నాయకులు హుస్సేన్, మట్టపర్తి సత్యనారాయణ, శ్రీనివాసరావు, హమాలీ నాయకులు వలి, తాపీ వర్కర్స్ యూనియన్ నాయకులు పోలేటి శ్రీహరి, రాము, ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు జి రాము సత్యనారాయణ, ఓల్డ్ టాక్సీ జూనియర్ నాయకులు శ్రీనివాస్, రాంబాబు, చప్పుడి భాస్కర్, వెంకటేశ్వరావు లక్ష్మణ్,ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జామా మసీద్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## - అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ షబ్బర్..

**పినపాక నియోజకవర్గ ప్రతినిధి( న్యూస్ తెలంగాణ) ఏప్రిల్ 25:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీద్ నందు శుక్రవారం మసీదు పరిధిలోని ముస్లిం సోదరులు అందరూ కలిసి నూతన కమిటీ నీ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గత 30 సంవత్సరాలుగా కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా కొనసాగుతూ ఉండటం విశేషం. గౌరవ అధ్యక్షులు : షేక్ అలీ ఖురేషి,అధ్యక్షులు: షేక్ అబ్దుల్ శబ్బార్ ఉపాధ్యక్షులు : షేక్ సాదిక్ పాషా, సంయుక్త కార్యదర్శి: షేక్ అబ్దుల్ మజీద్,ప్రధాన కార్యదర్శి: షేక్ బాజీ బాబా వెల్ఫేర్ సెక్రెటరీ : షేక్ అబ్దుల్ వహీద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ : షేక్ అన్వర్ జానీ కోశాధికారి: షేక్ హుస్సేన్ అలీ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శబ్బార్ మాట్లాడుతూ... పెద్దల సహాయ సహకారాలతో, సలహా, సూచనలతో జమా మసీద్ అభివృద్ధి తో పాటు ముస్లింలు ల యోగ క్షేమాలపై దృష్టి సారించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మసీదును అభివృద్ధి పథంలో నడుపుతామని హామీ ఇచ్చారు. ఈ ఏకగ్రీవ ఎన్నికకు సహాయ సహకారాలు అందించిన ముస్లిం సోదరులందరికీ



# : ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) ఏప్రిల్ 25**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో లిఆదరణ సేవా ఫౌండేషన్ లో మధిర సుందరయ్య నగర్ నివాసులైన కంచి పోగు ఆదాం (టీచర్ ) శ్రీమతి కొత్తపల్లి ప్రమీల (టీచర్) కుమార్తె కూతురు చిరంజీవి కంచి పోగు శ్రేష్ట జాస్మిన్ (గిఫ్ట్ ) పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి కేక్ కటింగ్ పండ్లు స్వీట్లు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన ఆదం కి మరియు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు శ్రేష్ట కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

# ముర్షత్ దర్గా ఉత్సవాల్లో భాగంగా



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (న్యూస్ తెలంగాణ )ఏప్రిల్ 25**

దర్గా ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి కవేలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం తిలకిచ్చడానికి భక్తులు అధిక సంఖ్యలో వివిధ గ్రామాల నుండి రావడం జరిగింది.
ఈ కావేలి కార్యక్రమం రాత్రి 9 గంటలకు మొదలై తెల్లవారుజాము వరకు కవేలి ప్రోగ్రాం కొనసాగింది. దర్గా నిర్వాహకుల ఆధ్వర్యంలో దర్గాలో పూల చెద్దర్ దట్టి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహమ్మద్ షజి, మహమ్మద్ ఖలీల్, సయ్యద్ సాబీర్, మహమూద్ వహీద్, కలిం ఖురేషి, మహమ్మద్ షఫీ, మహమ్మద్ అలీమ్, మహమ్మద్ వాజిద్, మహమ్మద్ రహమత్, మహమ్మద్ తాహిర్, మహమ్మద్ రఫీ, మహమ్మద్ సుజావుద్దీన్, మొహమ్మద్ వసీం, మహమ్మద్ లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం.

## వీరు నాయక్ ను ప్రశంసించిన కమిషనర్.




**కేసముద్రం,ఏప్రిల్ 25, న్యూస్ తెలంగాణ**: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి రోడ్డు లో మాజీ ఎంపీటీసి,బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ప్రారంభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప ఆలోచన విధానం అని ,వీరు నాయక్ ను ప్రశంసించారు.వేసవి కాలం లో వాహనదారులకు,ప్రయాణికులకు ఎంతో మందికి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఉపయోగ పడుతుందని,ఇలా చలివేంద్రాలు ఏర్పాటులో ఇతరులకు ఆదర్శనీయంగా ఉండడం అభినంద నీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ధన్నసరి మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, ఆత్మ చైర్మన్ నెహ్రూ రెడ్డి,మాజీ సర్పంచ్ సట్ల నర్సయ్య,వినోద్ రాజు, పట్టణ మాజీ ఉప సర్పంచ్ భద్రు నాయక్,రాజేష్,రుద్ర శ్రీకాంత్,భీమా నాయక్, వార్డ్ ఆఫీసర్ సింగిని ప్రభాకర్,సంతోష్,జవాన్, సుంచు శ్రవణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేబర్తి అంగన్వాడి కేంద్రంలో అన్వల్ డే




**మద్దూరు ఏప్రిల్ 25(న్యూస్ తెలంగాణ)**మండలంలోని రేబర్తి అంగన్వాడి సెంటర్-3 లో అన్యువల్ డే జరుపుకోవడం జరిగింది. దానిలో భాగంగా సూపర్వైజర్ పుష్పాలత రిలయన్స్ మరియు సి ఆర్ వై ఆర్గనైజేషన్ సి ఆర్ పి భార్గవి అంగన్వాడి సెంటర్ టీచర్ జ్యోతి పిల్లల యొక్క తల్లిదండ్రులు మరియు పిఎస్సి డాక్టర్ స్టువర్ట్ సన్ ఏఎన్ఎం,ఆశా వర్కర్స్ పాల్గొన్నా రు.దీనిలో సూపర్వైజర్ మరియు సిఆర్పి మాట్లాడుతూ అంగన్వాడి యొక్క ప్రాముఖ్యత వివరించడం జరిగింది. ఆటపాటలతో కూడిన విద్య యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ పిల్లలకు ఈ వయసులో ఆటపాటలతో కూడిన విద్య అవసరమని చెప్పారు.ఎవరిని ప్రైవేటు స్కూలుకు పంపించకూడదని మనకు అన్ని రకాల మెటీరియల్స్ వస్తున్నాయని పిల్లలు వినియోగించుకోవాలని చెప్పారు.

# తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా

**-బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం**

**- వాంకుడొత్ తరుణ్ నాయక్**



కేసముద్రం,ఏప్రిల్ 25, న్యూస్ తెలంగాణ: వరంగల్ లో 27న జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కేటిఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడొత్ తరుణ్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు తరుణ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారం చేపట్టి 18 నెలలు గడిచినప్పటికీ గ్యారెంటిలు హామీల అమలు విషయంలో పూర్తిగా విఫలం అయిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ బిఆర్ఎస్ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి గులాబి కార్యకర్త ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయలని తెలంగాణ ప్రజలకు గుండె ధైర్యమే ఈ గులాబి జెండా అన్నారు.

# కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా...

**మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ను కలిసిన**

**అశోక్ నగర్ నార్త్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు**



మేడిపల్లి ఏప్రిల్ 25( న్యూస్ తెలంగాణ) కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు.
శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ నార్త్ అశోక్ నగర్ కాలనీ నూతన కార్యవర్గం సభ్యులు, కాలనీ వాసులు మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు.అనంతరం నార్త్ అశోక్ నగర్ కాలనీ నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ అశోక్ నగర్ నార్త్ కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష కార్యదర్శులు ఎదులకంటి. శ్రీనివాస్ గౌడ్,కుంభం శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,ఎలందర్ రెడ్డి,అంజివర్ధన్,వెంకట్ రాంరెడ్డి వేణు,యాదవ రెడ్డి, వెంకటేశం,కిషోర్ రెడ్డి, పురుషోత్తంరెడ్డి,రాజు,సతీష్ అజయ్ రాఘవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకి అండగా ఉంటా:ఎమ్మెల్యే మురళీ నాయక్.

**చిట్ల కౌసల్యను పరామర్శించిన ఎమ్మెల్యే**



కేసముద్రం,ఏప్రిల్ 25, న్యూస్ తెలంగాణ: కేసముద్రం మున్సిపాలిటీ విలేజ్ కేసముద్రం ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ నాయకులు ఓ బి సి మండల పార్టీ అధ్యక్షులు చిట్ల సంపత్,విలేజ్ కేసముద్రం గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి,సోమన్న ల మాతృమూర్తి అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలిసి వారి స్వగృహనికి వెళ్లి ఆమెను పరామర్శించారు మహబూబాబాద్ శాసనసభ్యులు డా"భూక్య మురళీ నాయక్.అనంతరం కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించి ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాసాడి శ్రీనివాస్, విలేజ్ కేసముద్రం గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు అజ్మీరా రమేష్, నాయకులు సొసకండ్ల సుభాష్ రెడ్డి,జిల్లా నాయకులు,మండల నాయకులు,పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా డివిజన్ అభివృద్ధి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**ఐదు కోట్ల 40 లక్షలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పటాన్చెరు:ఏప్రిల్ 25(న్యూస్ తెలంగాణ) శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు డివిజన్ ను అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ నేతాజీ నగర్, సీతారామయ్య కాలనీ, గోకుల్ నగర్, తదితర కాలనీలలో ఐదు కోట్ల 40 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, పార్కులు, అంతర్గత మరుగు నీటి కాలువలు, విధి దీపాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వీటితోపాటు మరో రెండు



కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహా రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు

**-మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి హుజూర్ నగర్ ఏప్రిల్ 25: ( న్యూస్ తెలంగాణ ) దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా. శుక్రవారం లింగగిరి లో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ. మలేరియా వ్యాధి ఆడ ఎనాఫిలియస్ దోమ వ్యాధి ఉన్న వ్యక్తిని కుట్టి ఆరోగ్యవంతుణ్ణి కుట్టడం ద్వారా వ్యాపిస్తుందని చలితో కూడిన జ్వరం వచ్చి సరైన చికిత్స అందనట్లయితే నెలల తరబడి బాధిస్తుందని , మరణం కూడా సంభవించవచ్చని అన్నారు. కావున మన ఇంటి చుట్టుపక్కల దోమలను పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్త వహించాలని ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ కుండ చూడాలని ఇంటి కిటికీలకు జాలీలు అమర్చడం వస్త్రధారణలో మార్పులు, దోమల నివారణకు క్రీములను పూసుకోవడం స్ప్రేలు మరియు రసాయనాలతో కూడిన పొగ పెట్టడం ద్వారా దోమలను నివారించవచ్చు అన్నారు .ఈ కార్యక్రమంలో. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్




పద్మ,పీహెచ్ఎన్ నూర్జహాన్ బేగం హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ అలివేలుమంగ ,వరలక్ష్మి ,ప్రశాంతి నర్సింగ్ ఆఫీసర్లు మరియమ్మ ,శివ, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ ఫార్మసిస్టు ప్రియాంక, ముబారక్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మట్టపల్లి రజకసత్రం కు నారాయణ కు సంబంధంలేదు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి హుజూర్ నగర్ ఏప్రిల్ 25: ( న్యూస్ తెలంగాణ ) మట్టపల్లి రజకసత్రం కమిటి కి దాసరాజు నారాయణ (కాచవారిగూడెం) అనే వ్యక్తి కి సంబంధం లేదని రజక సత్రం కమిటి అధ్యక్షులు పిల్లుట్ల కృష్ణయ్య అన్నారు. శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన రజక సంఘం సమావేశంలో వారు మాట్లాడుతూ... రెండు తెలుగు రాష్ట్రాల రజక కులస్తుల సమక్షంలో మట్టపల్లి రజక సత్రం కమిటిని ఎన్నుకుని ఆ కమిటీ ద్వారా సత్రం అభివృద్ధి ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దాసరాజు నారాయణ మట్టపల్లి రజక సత్రం పేరుతో నకిలీ చందా రశీదు పుస్తకాలు ముద్రించుకొని వివిధ ప్రాంతాలలో మన రజక కులస్తులనే కాకుండా మిగతా వేరే కులాల వారినుండి దాసరాజు నారాయణ చందాలు వసూళ్ళు చేస్తున్న విషయం మా కమిటీ దృష్టికి వచ్చింది. ఇదే విషయంలో మట్టపల్లి రజక సత్రం కమిటి సభ్యులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న దాసరాజు నారాయణ పై మఠంపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో పాటు మన రజక కమిటి సంఘాల కు కూడా తెలియపరచి ఉన్నాము. ఉభయ తెలుగు రాష్ట్రాలు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలకు చెందిన రజక కులస్తులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి రజక సత్రం కమిటి సభ్యులు సట్టు నాగేశ్వర రావు, రేపాకుల కోటయ్య దుగ్గి వర్మ, పొనుగోటి కోటయ్య, రంగా, చిలకరాజు లింగయ్య, ఉల్లెందుల రమణయ్య రేపాకుల నారాయణ కొమ్మరాజు పిచ్చయ్య, చిత్తలూరి సునీత, వడ్లానపు శ్రీనివాస్, ఇందిరాల రామకృష్ణ, ఉద్దగిరి శ్రీనివాస్, దుగ్గి ఉషశ్రీ, కొమ్మరాజు అంజయ్య, పిల్లుట్ల ఆదినారాయణ, రమేష్ లు పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో పలు హెూటల్స్లో ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తున్న మున్సిపల్ కమీనర్ అశోక్ రెడ్డి

**ఏ పరిశుభ్రత పాటించని పంజాబీ దాబాకు జరిమాన విధించిన మున్సిపల్ అదికారులు**

**పరిశుభ్రత పాటించకపోతే చర్యలు**

**- మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి నేరేడుచర్ల, ఏప్రిల్ 25 :( న్యూస్ తెలంగాణ )

మున్సిలిటీ పరిధిలోని హెూటల్స్, రెస్టారెంట్లు, బేకరీలు, టిఫిన్ సెంటర్లలో పరిశుభ్రత పాటించకపోతే వాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమీషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు హెూటల్స్, బేకరీలను అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత పాటించకపోవడం వల్ల వాటిని తిన్న వినియోగదారులు ఆనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. నిబంధనలకు మేరకు హెూటల్స్, బేకరీలు, టిఫిన్ సెంటర్లు నిర్వహించాలని ఆదేశించారు. ఆనంతరం పరిశుభ్రత పాటించని రెడ్ బకెట్, పంజాబీ దాబాకు ఐదు వందల చొప్పున జరిమాన విధించారు. కార్యక్రమంలో మేనేజర్ యాకూబ్ పాషా, శానిటరీ ఇన్స్పెక్టర్ షరీఫ్, ఇన్విరాన్మెంట్ ఇంజనీర్ ప్రవీణ్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) ఏప్రిల్ 25**

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు దళిత మోర్చా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు రవిరాథోడ్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు వీరు గౌడ్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూపార్లమెంట్లో ప్రతినిత్యం కాంగ్రెస్ వాళ్ల చేతుల్లో రాజ్యాంగ ప్రతులు కనిపిస్తున్నాయి. బిజెపి, నరేంద్ర మోడీ రాజ్యాంగాన్ని మారుస్తారని దాన్ని కాపాడటానికి అని పదేపదే చెప్పారు. ఇది దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది. రాజ్యాంగాన్ని అపహస్యం చేసింది కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ స్వార్థం రాజకీయాల కోసం అనేకసార్లు సవరణలు చేశారు. ప్రపంచం గొప్ప మేధావిగా కీర్తించిన అంబేద్కర్ ని అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇది ఎవరో కాదు అంబేద్కర్ ఆత్మ కథలో ఆయనే చెప్పారు. అస్పృశ్యత అంటరానితనం నన్ను ఎంతగా బాధించిందో..నా ఓటమికి కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రయత్నం, నన్ను అవమానించిన పద్ధతి, పార్లమెంటులో అడుగుపెట్టకుండా చేసిన కుట్ర ఎక్కువ భాదించింది అని అంబేద్కర్ స్వయంగా చెప్పినట్టుగా మన చరిత్ర చెబుతుంది.ఈ దేశంలో ఉన్న ఆకలని, అంటరానితనాన్ని, అస్పృశ్యతను అర్థం చేసుకున్న బిడ్డనే కాకుండా ప్రపంచంలో ఉన్న వివిధ దేశాల రాజ్యాంగాలలోని మంచి విషయాలను సేకరించి అహో రాత్రులు కష్టపడి గొప్ప రాజ్యాంగాన్ని తయారు చేశారు. సమస్త సంప దలు దేశ ప్రజల అవసరాలను ఆకలిని తీర్చే విధంగా ఉండాలి,డెవలప్మెంట్ విత్ ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ అని ప్రవర్తించిన మహానాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్.77 ఏళ్ల తర్వాత కూడా ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థ భారత్ కి ఉంది అనడానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే అలాంటివారు భారతీయ జనతా పార్టీని పట్టుకొని నియంతృత్వం వైపు తీసుకుపోతున్నారని రాజ్యాంగం మారుస్తుందని అబద్ధపు ప్రచారం చేశారు.శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం ప్రాణాలు కోల్పోయారు. ఉపాధ్యాయ రాసుకున్న విషయాలను సంపూర్ణంగా ఆచరించి చూపిస్తున్న నాయకుడు నరేంద్ర మోడీ. దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం ఆలోచిస్తున్నా ఆలోచించిన పార్టీ బిజెపి. కాంగ్రెస్ పార్టీ తన స్వార్థం కోసం అధికారమే పరమాధిక పనిచేసే పార్టీ. ఎలక్షన్ ఓరియెంటెడ్ ఆలోచనలు..పవర్ ఓరియెంటెడ్ ఆలోచనలు తప్ప పీపుల్ ఓరియెంటెడ్ ఆలోచనలు లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ. అనేక పార్టీలో కుటుంబ పార్టీలు మాత్రమే.టిఆర్ఎస్ కుటుంబ పార్టీ.ఎంఐఎం పార్టీ కుటుంబ పార్టీ. కాంగ్రెస్ కుటుంబ పార్టీ.కానీ ప్రజల పార్టీగా ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ. ఫ్లాట్ ఫాం మీద చాయ్ అమ్ముకునే ఒక మామూలు బిడ్డను ప్రధానమంత్రిని చేసిన పార్టీ బిజెపి. నరేంద్ర మోడీ వచ్చిన 11 ఏళ్లలో ఈ జాతి తలదించుకుని సందర్భం ఎక్కడన్నా ఉందా ? ఎక్కడైనా ఒక స్కాం జరిగిందా ? మోడీ ఇలానే కొనసాగితే స్వార్థ రాజకీయ పార్టీలకు ప్రమాదమని మోడీ. అంటే భయపడుతున్నారు. రాహుల్ గాంధీ అమెరికా పోయి దేశ ప్రతిష్టను తీస్తున్నారు. దేశంలో ఎన్నికల మీద ప్రజలమీద ప్రజాస్వామ్యం మీద నమ్మకం లేదు.రాజ్యాంగం మీద ఎన్నికల కమిషన్ మీద ప్రజాస్వామ్య మీద ప్రజల మీద నమ్మకం లేదు.మీ చేష్టలు, చిల్లర పనులు చూసి మీరేనా మమ్మల్ని పాలించిందని సిగ్గుతో తలదించుకుంటున్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కి భారతరత్న స్వాతంత్రం వచ్చినప్పుడు ఇవ్వాలి. కానీ కాంగ్రెస్ ఇవ్వకపోతే విపి సింగ్ ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రపంచ మేధావులలో గొప్పవాడు అని భారతరత్న ఇచ్చి సత్కరించారు. వాజ్పేయి ఆయన ఫోటోను పార్లమెంట్లో పెట్టారు. నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత పంచ తీర్థాలను తీర్చిదిద్దారు. ఢిల్లీలో అంబేద్కర్ స్టడీ సెంటర్ ను చూస్తే గర్వం కలుగుతుంది. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు సజీవంగా ఉంచుతున్న పార్టీ భారతీయ జనతా పార్టీ. కాంగ్రెస్ ఖాతం అవుతున్న పార్టీ.అంతరించిపోతున్న పార్టీ.బిజెపి దేశంలోనే అతి గొప్ప ప్రజాస్వామ్య పార్టీగా ప్రపంచంలోనే భరత జాతి ఆత్మగౌరవాన్ని ఎగురవేసిన నాయకుడు నరేంద్ర మోడీ.ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా తీర్చిదిద్దుతున్న నాయకుడు నరేంద్ర మోడీ దీనికి కారణం భారత రాజ్యాంగం, అంబేద్కర్ .కాబట్టి ఆయన జయంతి ఉత్సవాలను ప్రతి గల్లీలో బస్తీలో గ్రామంలో నిర్వహిస్తున్నాము.ప్రపంచంలో ఇన్ని విగ్రహాలున్న మహనీయుడు ఇంకొకరు లేరనుకుంటా.వారిని సన్మానించుకోవడం గౌరవించుకోవడం అంటే మన జాతిని మన ప్రజాస్వామ్యాన్ని గౌరవించుకోవడం.రేపటి తరాలకు స్ఫూర్తిని అందించడం.భారత్ మాతాకీ జై. జై భీమ్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం.నున్నా రవికుమార్ ఖమ్మం జిల్లా పాలేరు అసెంబ్లీ అభ్యర్థి

# కలెక్టర్ ను కలిసిన సింగరేణి అధికారులు

## -ప్రభుత్వంతో సింగరేని కాలరీస్ అధికారుల అవగాహన ఒప్పందం..



**పినపాక నియోజకవర్గ ప్రతినిధి( న్యూస్ తెలంగాణ) ఏప్రిల్ 25:**

మణుగూరు సింగరేణి అధికారులు శుక్రవారం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ని ఐడిఓసీలో కలిశారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కట్టు వాగు , మెట్ల వాగు పూడిక తీత పనులు అదేవిధంగా మణుగూరు మున్సిపాలిటీ లోని ప్రాంతాలు వరద ప్రభావానికి గురి కాకుండా కట్టుదిట్టమైనటువంటి ఏర్పాట్లు చేయడానికి కలెక్టర్ ని కలిసి ప్రభుత్వంతో 83.25.లక్షలు కు గాను ఎం ఓ యు చేసుకున్నారు. సింగరేణి కాలరీస్ వలన సంస్థ చుట్టుపక్కలలో ఉన్న గ్రామాలలో అందరికీ కూడా విద్య, వైద్య సహాయం ఉద్యోగ సౌకర్యాలు కల్పిస్తూ చెరువులు, కుంటలు, వ్యవసాయం మౌలిక వసతులు తదితర అనేక ఇటువంటి సదుపాయాలు ప్రజలకు కల్పిస్తున్నందుకు సింగరేణి అధికారులను

# గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి.

## -పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య.



**న్యూస్ తెలంగాణ ,మంథని,కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోని గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి అని పెద్దపెల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు.శుక్రవారం కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శిలు చే సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చూసే బాధ్యత ప్రతి కార్యదర్శి పై ఉందని అన్నారు. త్రాగునీటి ఎద్దటి ఉన్నచోట దానికి ప్రత్యామ్నాయంగా త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ వేసవిలో మిషన్ భగీరథ నీరు తక్కువగా రావడం జరుగుతుందని దాన్ని వృధా చేయకుండా వాడుకునేలా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఎక్కడైనా పైప్ లైన్ పగిలినచో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి త్రాగునీరు అందించాలని అన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ ను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతి కార్యదర్శి గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కార్యదర్శుల పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ ఎంపీడీవో గంగాల లలిత, ఎంపీ ఓ కాటం భాస్కర్, గ్రామ కార్యదర్శులు రాజ్ కుమార్, బచ్చల ప్రసాద్,అంబటి శంకర్, రామ్మోహన్,జంజర్ల అమల , ప్రవళిక, సాయి శ్రీ, ముల్మూరి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాలపై అవగాహన




**కేసముద్రం ఏప్రిల్ 25, న్యూస్ తెలంగాణ:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధి బ్రహ్మంగారి గుడి తండాలోని అంగన్ వాడీ కేంద్రంలో శుక్రవారం కిషోర బాలికలకు బాల్య వివాహాలు,పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఐసీపీఎస్ నరేష్ మాట్లాడుతూ...పోక్సో చట్టం,గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి వివరించారు. అదేవిధంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆర్.విజయ మాట్లాడుతూ... అమ్మాయిలు, అబ్బాయిల పెళ్లి వయస్సు గూర్చి, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో యుక్త వయస్సు బాలికలు, తల్లులు,అంగన్ వాడీ టీచర్స్ బి.జ్యోతి,ఈ. రాజమణి,జె.లలిత, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ




**న్యూస్ తెలంగాణ, రామగిరి** రామగిరి మండలం నవాబ్ పేటకు చెందిన మల్లోజి మల్లారెడ్డి భార్యకు ఇటీవల అనారోగ్యం కారణంగా కరీంనగర్ హాస్పిటల్ లో చికిత్స పొందడం జరిగింది రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఆమెకు హాస్పటల్ కు సంబంధించిన ట్రీట్మెంట్ పూర్తిగా చేయించడం జరిగిందని తెలిపారు. వారి కుటుంబం కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం పనులకు వెళ్లకపోవడంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఐన్టియుసి నాయకులు పరమంకుశం శ్రీనివాస చారి దృష్టికి తీసుకురాగా వారు అమ్మ ఫౌండేషన్ శ్రీజ ని సంప్రదించి మల్లారెడ్డి కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు ఇప్పించడం జరిగింది. అందుకుగాను ఆ కుటుంబసభ్యులు అమ్మ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోలుమూరి శ్రీనివాస్,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల మోహన్, ముడత శంకర్, పాక్స్ మాజీ డైరెక్టర్ ఆసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


# ఉద్యమకారుల జేఏసి ఎన్నిక

**న్యూస్ తెలంగాణ,పెద్దపల్లి** తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడిగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మట్ట రాజయ్య ని మరియు జిల్లా జనరల్ సెక్రెటరీగా కళాధర్ రెడ్డి నియమించారు.ఈ మేరకు రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి మరియు రెడ్డి రాంరెడ్డి మరియు కృష్ణ ఫర్ మరియు ప్రసాద్ ప్రకటించారు.ఈ పదవి రావడానికి ఎంతగానో కృషి చేసినటువంటి రాష్ట్ర వైస్ చైర్మన్ బోగే పద్మ కి మట్ట రాజన్న కళాధర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ సమయంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని అలాగే ప్రత్యేక తెలంగాణలో ప్రతి ఉద్యమకారుల్ని గుర్తించి వారికి పెన్షన్ మరియు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ గృహాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరికి ఈ పదవి రావడం పట్లమేదరి లింగస్వామి పంతకాని రవి దాసరి ప్రసాద్ గట్టపెల్లి మండలం నుంచి బండ సురేష్ గాదం శంకర్ హర్షం వ్యక్తం చేశారు.కాగా ఉద్యమకారుల హక్కులకై పోరాటం చేస్తామని రాజయ్య మరియు కళాధర్ రెడ్డి పేర్కొన్నారు.

# భూభారతి చట్టం రైతులకు చుట్టంలాంటిది.

## - కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్.

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మునగాల ఏప్రిల్ 25:( న్యూస్ తెలంగాణ )**



మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి రోజున భూ సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులకు చుట్టం లాంటిదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలకేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని భూభారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ,ఎమ్మార్వో ఆంజనేయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి పై రైతులకు అవగాహన కార్యక్రమం







సిరికొండ ప్రతినిధి ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ)

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం కేంద్రంలో గల రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో భూభారతి పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అదనపు కలెక్టర్, కిరణ్ కుమార్, ఉర్దూ అకాడమీ చైర్మన్, తాహెర్ బిన్ హందన్ ఇంచార్జ్ ఆర్డిఓ స్రవంతి, లు రైతులకు భూభారతిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్, రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ ధరణి స్థానంలో భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందని ఇందులో భూముల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భూములు కొన్న వారికి మ్యాపింగ్ కూడా వేసి పాస్ బుక్ తో అందజేయడం జరుగుతుందని భవిష్యత్తులో ఎలాంటి గొడవలు జరగకుండా ఉంటుందని రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేధావులతో చర్చించి భూభారతి ని తీసుకొచ్చారు అని ఆధార్ కార్డు మాదిరిగా భూదాన్ నెంబర్ కూడా ఇవ్వడం జరుగుతుందని, అన్నారు, సిరికొండ మండల కేంద్రంలో వాగులను కబ్జా చేసుకుని కొందరు పట్టాలు చేసుకున్నారని ఈ విషయంపై దృష్టి సాధించాలని వాగు సమస్యలు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు విన్నవించారు .

సిరికొండ మండల కేంద్రంలో రెండు బైపాస్ రోడ్లు మంజూరయ్యాయి అని వెంటనే పనులు ప్రారంభించే విదంగా చూడాలని, సిరికొండ గ్రామస్తుల కష్టాలకు తీర్చాలని, సిరికొండ నుండి భీమ్గల్ వెళ్లే రాహా దరిలో వర్షాకాలం లో దొండ్ల వాగు వద్ద సమస్య తీవ్రంగా ఉందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మాంతు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇన్చార్జి ఆర్డీవో స్రవంతి, తహసిల్దార్ రవీందర్ రావు, ఎంపీడీవో మనోహర్ రెడ్డి, సొసైటీ చైర్మన్, చెల్లెం గంగాధర్, కమ్మపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సంపత్ రెడ్డి ముత్తన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, డిసిసి కార్యదర్శి ఎర్రన్న, పార్టీ నాయకులు, నర్సారెడ్డి, నర్సింగ్ రావ్, రాజేందర్ గౌడ్, అసిఫ్, మొట్టల రాము గౌస్, సురేష్, మైపాల్ నరేందర్, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలుజారి ఒకరి మృతి



సిరికొండ ప్రతినిధి ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ )

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పోతునూరు గ్రామానికి చెందిన, పెరిక సాగర్ శుక్రవారం మధ్యాహ్నం సమయంలో చిన్నవాల్గొట్ గ్రామ శివారులోని, రోడ్ల పెద్ద లింగం కు చెందిన వ్యవసాయ బావిలో కాల కృత్యాలు నిమిత్తం వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోవడంతో మృతి చెందినట్లు పేరిక సాగర్ భార్య ఫిర్యాదు కొరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిరికొండ ఎస్సై ఎల్ రామ్ తెలిపారు.

# ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**- సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, 25 ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ):

భద్రాద్రి జిల్లా, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శుక్రవారం రోజున ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను తెలుసుకుని తక్షణమే విచారణ చేపట్టి న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే వ్యక్తులను గుర్తించి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను, సిఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాసరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ ది ఆశయశుద్ధి, చిత్తశుద్ధి.

**గాంధేయ మార్గంతో రాష్ట్రం సాకారం.**

**కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.**

**ఆదివారం వరంగల్ లో జరుగనున్న బహిరంగసభను**

**విజయవంతం చేయాలి :, ఎమ్మెల్సీ తాతమధుసూదన్.**

**ధాన్యం కొనుగోళ్లలో రాజకీయం.. మాజీ ఎమ్మెల్యే సండ్ర.**

**బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి.. మాజీ ఎమ్మెల్యే కందాళ.**




ఖమ్మం బ్యూరో (న్యూస్ తెలంగాణ) ఏప్రిల్ 25

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయశుద్ధితో, చిత్తశుద్ధితో గాంధేయమార్గంలో ఉద్యమం చేసి రాష్ట్ర ఏర్పాటును సాకారం చేశారని, 24 ఏళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ఆదివారం అనగా 27 ఏప్రిల్ న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని సూచించారు. శుక్రవారం ఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి తదితరులుతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.ముందుగా జమ్మూకాశ్మీర్లోని పహెల్గాంలో ఉగ్రదాడిలో మరణించినవారి కోసం మౌనం పాటించారు.తెలంగాణ బిడ్డల ఆకాంక్షలు నెరవేర్చేందుకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనే లక్ష్యంగా కేసీఆర్ చూపిన పటిమ మరువరానిదని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీని స్థాపించి 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా, తెలంగాణ ఉద్యమానికి వేదికగా నిలిచిన వరంగల్ జిల్లాలో ఆదివారం రజతోత్సవ సభ జరుగుతుందని వెల్లడించారు. 24 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ అనేక ఎత్తుపల్లాలను చూసిందని, గుప్పెడు మంది ఉద్యమకారులతో ముందుకుసాగిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుకు సాగిందని చెప్పారు. చిత్తశుద్ధి, ఆశయశుద్ధితో గాంధేయ మార్గంలో కేసీఆర్ ముందుకు సాగారని, రాష్ట్రం సిద్ధించాక భారత దేశంలోనే గొప్ప రాష్ట్రంగా మలచాలని కేసీఆర్ భావించి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు.మోసపూరిత హామీలిచ్చిన కాంగ్రెస్..పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అనేక పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని, 16 నెలల పాలనలోనే కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పనిచేస్తుందని ప్రజలు ఇప్పుడు గుర్తుకు తెచ్చుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ముందుకుసాగాలంటే కేసీఆర్ రావాలే అని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఆదివారం వరంగల్ జిల్లా లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్ దిశానిర్దేశం చేయబోతున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తాము వస్తామని ముందుకు వస్తున్నారని, ఎండల నేపథ్యంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ యువతకు మాత్రమే రావడానికి అవకాశమిస్తున్నామని చెప్పారు. జిల్లాకు 30 వేలు రావాలని తమకు పైనుంచి ఆదేశాలు వస్తే ఇప్పటికే 40 వేల మంది బహిరంగ సభకు రావడానికి సిద్దమయ్యారని తెలిపారు.ధాన్యం కొనుగోళ్లలో రాజకీయాలు.. సండ్ర వెంకటవీరయ్యధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు. జిల్లాలోని ఏ ప్రాంతానికి వెళ్లినా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్తాలు ఇందిరమ్మ కమిటీలకు అప్పగించారని, ధాన్యం కొనుగోళ్లలో కూడా రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు నడుపుతున్నారని, తప్పుడు పద్ధతుల్లో రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లపై శ్రద్ధ వహించాలని సూచించారు. అధికార యంత్రాంగం వెంటనే అప్రమత్తమై ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ:ఆదివారం వరంగల్ లో జరుగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా నుంచి భారీ ఎత్తున ప్రజలు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కో

### ప్రభుత్వంతో సింగరేని కాలరీస్ అధికారుల అవగాహన ఒప్పందం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, 25 ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ):

మణుగూరు సింగరేణి అధికారులు శుక్రవారం రోజున కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ని ఐడిఓసీలో కలిశారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కట్టు వాగు మరియు మెట్ల వాగు, పూడిక తీత పనులు మరియు మణుగూరు మున్సిపాలిటీ అంతా కూడా వరద ప్రభావిత ప్రాంతానికి గురి కాకుండా కట్టుదిట్టమైనటువంటి ఏర్పాట్లు చేయడానికి కలెక్టర్ ని కలిసి ప్రభుత్వంతో 83.25.లక్షలుకు గాను ఎంఓయు చేసుకున్నారు. సింగరేణి కాలరీస్ వలన సంస్థ చుట్టుపక్కలలో ఉన్న గ్రామాలలో అందరికీ కూడా విద్య, వైద్య సహాయం ఉద్యోగ సౌకర్యాలు కల్పిస్తూ చెరువులు, కుంటలు, వ్యవసాయం మౌలిక వసతులు తదితర అనేక ఇటువంటి సదుపాయాలు ప్రజలకు కల్పిస్తున్నందుకు సింగరేణి అధికారులను కలెక్టర్ అభినందించారు.



# రెవెన్యూమంత్రి పేరిట వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

**అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు మంత్రి పొంగులేటి హెచ్చరిక**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, 25 ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ): రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( వయస్సు 34), మచ్చ సురేష్ ( వయస్సు 30) హైదరాబాద్ నాగోల్లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పిఎలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుండి తన పిఎలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 / 040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## క్రీడా కారుల కోసం క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తున్న ఐటీడీఏ పి ఓ రాహుల్ ఐఏఎస్



భద్రాద్రి జిల్లా బ్యూరో, భద్రాచలం 25 ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ): వివిధ క్రీడలలో ప్రావీణ్యం ఉండి సరైన క్రీడా స్థలాలు లేక యువతీ యువకులు క్రీడల పట్ల మక్కువ చూపలేకపోతున్నారని తప్పనిసరిగా భద్రాచలం పట్టణంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ అన్నారు.

శుక్రవారం నాడు భద్రాచలం పట్టణంలోని సుందరయ్య నగర్ లోని డి ఆర్ సి సి పక్కన ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల నుంచి మొదలుకొని పల్లెల వరకు ఎక్కడ చూసినా ఖాళీగా ఉన్న ప్రదేశాలలో పిల్లలు సరదాగా ఆటలాడుకుంటూ కనిపిస్తారని, కానీ భద్రాచలంలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతీ యువకులు చాలామంది ఉన్న వారు ఆటలు ఆడుకోవడానికి సరైన క్రీడా ప్రాంగణాలు లేకపోవడం వలన ఎంతోమంది క్రీడాకారులు నిరుత్సాహానికి గురి అవుతున్నారని అన్నారు. క్రీడాకారులను దృష్టిలో పెట్టుకొని సుందరయ్య నగర్ లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రీడా ప్రాంగణానికి అనువుగా ఉన్నది లేనిది సంబంధిత రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకొని తప్పనిసరిగా స్టేడియం ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం సుందరయ్య నగరంలోని ఇందిరమ్మ కాలనీ సందర్శించి, సొంత భూమి ఉండి ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చని అన్నారు. అనంతరం భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఉన్న ఆదివాసి గిరిజనుల మహనీయుల విగ్రహాలకు ఏమైనా మరమ్మత్తులు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి తనకు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ హరీష్, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ నరసింహారావు, ఏఈ శివ, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## : ట్రైబల్ మ్యూజియం వాల్పోస్టర్ ఆవిష్కరణ

భద్రాద్రి జిల్లా బ్యూరో, భద్రాచలం 25 ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ):



ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ప్రారంభమైన నాటి నుండి రోజురోజుకీ సందర్శకుల తాకిడి పెరుగుతున్నదని, మ్యూజియంను మరింత ప్రాచుర్యంలోకి తేవడానికి రెవెన్యూ అధికారుల సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.

శుక్రవారం నాడు ఐటిడిఏ మ్యూజియంకు సంబంధించిన స్టిక్కర్లను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఆర్డీవో ఛాంబర్ లో ఆర్డీవో దామోదర్ రావుతో కలిసి రెవెన్యూ అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సందర్శకులకు మరియు పర్యాటకులకు ఆకర్షించేలా ట్రైబల్ మ్యూజియంను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజు సందర్శకులు వారి కుటుంబాలతో వచ్చి ట్రైబల్ మ్యూజియంలోని కళాఖండాలను తిలకించి గిరిజన వంటకాలను ఆస్వాదిస్తున్నారని, మ్యూజియం యొక్క ప్రాముఖ్యత ఖండాంతరాలకు తెలియజేయడానికి సంబంధిత రెవెన్యూ అధికారులు మీ ఆధీనంలో ఉన్న లాడ్జిలకు ఇతర కార్యాలయాలకు తెలియజేసి మ్యూజియం అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, జేడీఎం హరికృష్ణ, సబ్ కలెక్టర్ కార్యాలయం తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ పాండ్స్ ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు.

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, 25 ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ): వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం చంద్రుగొండ పర్యటనలో భాగంగా స్థానికంగా ఉపాధి హామీ పథకంలో రైతు చేపల మడుగు తిరుపతి వ్యవసాయ క్షేత్రంలో 20/20 విస్తీర్ణంలో సుమారు రెండు లక్షల 25 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఫామ్ పౌండ్ నిర్మాణాలు కచ్చితంగా చేపట్టాలని దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ ఫామ్ పాండ్ లద్వారా చేపల పెంపకం చేపట్టి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం పరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర పంటగా చేపల పెంపకం, మునగ, అజోల్ల వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. అనంతరం కలెక్టర్ చేపలమడుగు నాగేంద్ర బాబు అనే రైతు ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరంలో సాగు చేస్తున్న మునగ సాగును పరిశీలించి మునగ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు రైతుని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతుకు మునగ సాగు లో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పద్ధతులు గురించి వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎకరం పొలంలో 1000 మొక్కలను నాటినట్లు ఆయన తెలిపారు. మునగ మొక్కలు నిటారుగా పెరగడం ద్వారా గాలి దుమ్ము వంటి సమయాల్లో మొక్కలు విరిగిపోయే అవకాశం ఉందని కాబట్టి చిన్న ముక్కలుగా ఉన్నప్పుడే తలవిరుపు చేపట్టాలని రైతుకు సూచించారు. మునగ సాగు వలన వచ్చే లాభాలను గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా లాభాలు ఆర్జించవచ్చని రైతులకు తెలిపారు. మునగ సాగు చాలా లాభసాటి మరియు పర్యావరణ అనుకూలమైన పంట అని అన్నారు. మునగ ఆకులు, కాయలు, విత్తనాలు, పూలు మరియు వేర్లు అన్నింటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. ఇది చిన్న, సన్నకారు రైతులందరికీ ఒక మంచి ఆదాయ మార్గం, ఎందుకంటే దీనికి తక్కువ నీరు మరియు కూలీల అవసరం ఉంటుందని, అంతేకాకుండా, ఎరువులు, పురుగు మందులు కూడా ఎక్కువగా వాడాల్సిన అవసరం ఉండదు. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకుంటారు కాబట్టి, కాయలను సులభంగా, తకువ కాలంలోనే స్థానిక మారెట్లకు తరలించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చంద్రుగొండ తాసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీకు దండం పెడతాం సారు

## మాకు రోడ్డు వెయ్యండి

**అంటున్న శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గిరిజనలు...**

**వర్షాకాలం వస్తే ఎన్ని ప్రాణాలు పోతాయో అర్థం కాని పరిస్థితిలో గిరిజన బిడ్డలు...**

**రోడ్డు లేక గతంలో సమయానికి వైద్యం అందక ఎన్నో ప్రాణాలు పోయినాయి మాపై దయ చూపండి...**



భద్రాద్రి జిల్లా బ్యూరో, 25 ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలో గల శ్రీరామ్ పురం, ఎస్టీ కాలనీలో మీకు దండం పెడతాము. సారు మాకు రోడ్డు వేయండి అంటూ... రెండు చేతులు జోడించి చిన్నపిల్లలు మొదలుకొని పండు ముసలి వరకు వేడుకుంటున్న శ్రీరాంపురం ఎస్టీ కాలనీ రిజనులు.వర్షాకాలం వస్తే ఎన్ని ప్రాణాలు పోతాయో అర్థం కాని పరిస్థితిలో గిరిజన బిడ్డలు ఆనాయకుడు వస్తే చేస్తాడు. ఈ నాయకుడు వస్తే చేస్తాడు అని ఓట్లు వేసాము ఇంతవరకు మా గ్రామానికి ఎటువంటి సౌకర్యాలు కల్పించలేదు కనీసం మట్టి రోడ్డు అయినా పోయమని వేడుకుంటున్న ఇంతవరకు ఏ అధికారి గాని ఏ నాయకుడు కానీ మా గ్రామం వైపు కన్నెత్తి చూడలేదు కరెంటు లేదు మంచినీళ్లు కనెక్షన్లు లేవు మా కాలనీలో చిన్న పిల్లలు సుమారు 60 నుంచి 70 మంది ఉన్నారు. వారికి స్కూల్ లేదు సరైన రోడ్డు లేదు ఇప్పటివరకు ఎంతో మంది అధికారులకు దరఖాస్తులు ఇచ్చినాము, నాయకులకు ఇచ్చాము, కానీ ఏ అధికారి నాయకులు మాపై దయ చూపలేదు, వర్షాకాలంలో ఎవరికైనా ఆరోగ్యం బాగా లేదంటే సరైన రోడ్డు మార్గం లేక కావిడి కట్టుకొని తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి అలా ఎంతోమందిని తీసుకు వెళ్ళాము కొందరు ప్రాణాలతో తిరిగివచ్చారు. మరికొందరు తిరిగిరాని లోకాలకు వెళ్లారు. మాపై దయచూపి మాకు రోడ్డు వేయగలరని చిన్న పిల్లలు మొదలుకొని పండు ముసలి వరకు అందరు కలిసి రెండు చేతులు జోడించి వేడుకుంటున్నారు. రోడ్డు లేక గతంలో సమయానికి వైద్యం అందక ఎన్నో ప్రాణాలు పోయాయి. కరెంటు లేక గత సంవత్సరం పాము కరిచి ఒక మహిళ చనిపోయారు. ముగ్గురు చిన్న పిల్లలు ఆరోగ్యం బాగాలేక సమయానికి హాస్పటల్ కి వెళ్లలేక మార్గం మధ్యలోనే చనిపోయారు. కనీసం ఇప్పుడైనా వర్షాకాలం రాకముందే మా ఎస్టీ కాలనీకి గ్రావెల్ రోడ్డు వేయించ గలరని వేడుకుంటున్న శ్రీరాంపురం ఎస్టి కాలనీ గిరిజనలు.గతంలో రోడ్డు వచ్చిందని హడావుడి చేసి ఐటీడీఏ పీవో మా ఎస్టీ కాలనీకి వస్తున్నారని, అటు ఫారెస్ట్ అధికారులు మండల అధికారులు అందరూ రోడ్డు దాకా వచ్చి ఐటీడీఏ పీవో ఎలక్షన్ కోడ్ ఉంది తర్వాత వస్తాను అని వెనుతిరిగి వెళ్లారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే మీ ఎస్ టి కాలనీకి రోడ్డు వేయిస్తామని అలాగే బాల వెలుగు స్కూలు అంగనవాడి స్కూల్ కంపల్సరీ కట్టిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఏ అధికారులు ఏ నాయకులు మా ఎస్టి కాలనీలో ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడం చాలా బాధాకరమని ఇకనైనా ఉన్నత అధికారులు నాయకులు చొరవ తీసుకొని మా శ్రీరాంపురం ఎస్టి కాలనీ కి రోడ్డు కరెంటు మంచినీటి సదుపాయం స్కూలు అంగన్వాడి కేంద్రం కల్పించాలని వేడుకుంటున్నా గిరిజన బిడ్డలు.

# నిజామాబాద్ రీజినల్ మేజర్ లీగ్ బేస్ బాల్ ఛాంపియన్ నిజామాబాద్ పైరేట్స్(సత్యశోధక్ జట్టు)

సిరికొండ ప్రతినిధి ఏప్రిల్ 25( న్యూస్ తెలంగాణ) ఆర్మూర్ మినీ స్టేడియం క్రీడా మైదానంలో ఈనెల 21నుండి 24 వరకు జరిగిన మేజర్ లీగ్ బేస్ బాల్ అండర్ 11 ఛాంపియన్ షిప్ పోటీలలో నిజామాబాద్ పైరేట్స్ (సత్యశోధక్ జట్టు) విజేతగా నిలిచి ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నట్లు, సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ నర్సయ్య,తెలిపారు. రీజినల్ స్థాయిలో లిగ్ దశలో నిజామాబాద్ పైరేట్స్ (సత్యశోధక్ ) జట్టుతో పాటు 12 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్లో నిజామాబాద్ పైరేట్స్ (సత్యశోధక్ జట్టు) తొర్లికొండ జట్టుపై ఘన విజయం సాధించి ఛాంపియన్లు గా నిలిచి మేజర్ లీగ్ బేస్ బాల్ కప్ ఇండియా హెడ్ ఇంచార్జ్ జపాన్ కు చెందిన మిస్టర్ రియో చేతుల మీదుగా ట్రోఫీని అందుకున్నారు.కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో జూన్ మొదటి వారంలో జరగనున్న జాతీయ మేజర్ లీగ్ బేస్ బాల్ ఇండియా కప్ -2025 పోటీలకు నిజామాబాద్ పైరేట్స్ (సత్యశోధక్) జట్టు ఎంపికైనట్లు నిజామాబాద్ రీజినల్ లీగ్ బేస్ బాల్ అండర్11 విభాగంలో సత్యశోధక్ పాఠశాల జట్టు ఛాంపియన్ గా నిలవడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య హర్షం వ్యక్తం పరుస్తూ జట్టు విజయానికి కృషి చేసిన పాఠశాల క్రీడాకారులను, కోచ్ మేనేజర్లను మరియు సహకారం అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.



# రజతోత్సవ సభకు తరలుదాం

**వరంగల్ సభతో కాంగ్రెస్ కు సెగ.**

**ఇంటింటికీ, ఊరూరా తరలిరావాలని ప్రజలకు పిలుపు.**

**కోదాడ నియోజకవర్గంలో అభివృద్ధి జాడలు ఎక్కడో.**

**కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.**



కోదాడ ప్రతినిధి, ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ):

బీఆర్ఎస్ 25 వసంతాల రజతోత్సవ సభతో కాంగ్రెస్ మోసపూరిత హామీలు, దాష్టికం వెల్లడి కానున్నాయని కోదాడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఈ ఏప్రిల్ 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి పల్లె, గడప నుంచి ఒక్కొక్కరు చొప్పున హాజరు కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన వారి నివాసంలో మాట్లాడారు. అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో చేతులెత్తేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రిని అని చెప్పుకునే ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ, హుజూర్నగర్లలో నిధుల వరద.. అభివృద్ధి జాడ ఎక్కడ అని ప్రశ్నించారు. కోదాడలో మా ప్రభుత్వంలో చేసిన అభివృద్ధే కనిపిస్తుంది తప్ప కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. కోదాడ నియోజకవర్గం నుంచి గులాబీ దండు వేల సంఖ్యలో కదలి రావాలని, ప్రతి ఊరికి నియోజకవర్గ కేంద్రంగా బస్సులు, ఇతర వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని, పెద్ద ఎత్తున హాజరై కాంగ్రెస్ పై ప్రజాగ్రహాన్ని వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని, కాంగ్రెస్ సంవత్సరన్నర కాలానికే ప్రజాగ్రహానికి గురైందని విమర్శించారు. మళ్లీ కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని, రజతోత్సవ సభ ద్వారా ఇది స్పష్టం కానుందని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గంలో అది చేస్తాం ఇది చేస్తామని ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి ప్రజలను మోసం చేశారు తప్ప అభివృద్ధి ఏమీ జరగలేదని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏం జరుగుతుందో ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా సభకు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని, ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమని స్పష్టం చేశారు. కేసీఆర్ పై అభిమానం, బీఆర్ఎస్ చేసిన పరిపాలనపై ఇప్పటికీ చర్చించుకుంటున్నారని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రసంగం కోసం రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని వివరించారు.

# భూభారతి చట్టం రైతులకు వరం

**భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వమే**
**ఉచితన్యాయ సహాయం అందిస్తుంది**
**భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు**
**గ్రామాల్లోనే పరిష్కారం**
**వారసత్వ భూముల పట్టా మార్పిడికి క్షేత్ర స్థాయి**
**విచారణ**
**జిల్లా కలెక్టర్**
**తేజస్ నంద్ లాల్ పవార్**



కోదాడ ప్రతినిధి, ఏప్రిల్ 25 (న్యూస్ తెలంగాణ):

భూ సమస్య ల పరిష్కారానికిరైతులకు ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందజేస్తుందని
జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు కోటయ్య గార్డెన్ పంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం2025 అవగాహన సదస్సును జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలోని వైఫల్యాలను గుర్తించి ఎలా పరిష్కారం చేయాలో తెలంగాణ ప్రభుత్వం అలోచించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరణి పైకమిటీ వేసి18 రాష్ట్రాలలో పరిశీలించి నిపుణులు,రిటైర్డ్ రెవిన్యూ అధికారులు,మేధావులసలహాలు సూచనలు తీసుకొని ముసాయిదాను తయారుచేపించి పబ్లిక్ డోమైన్ లో పెట్టి ప్రజల నుండి అభిప్రాయాలు,సూచనలు సేకరించి అద్భుతమైన భూభారతి చట్టం రూపొ%శీ%ధించారని అన్నారు.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రియల్14 రోజున భూభారతి చట్టంముఖ్యమంత్రి ప్రారంభించి 4 మండలాలో పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టడం జరిగిందని తెలిపారు.తదుపరిజిల్లాకుఒక్క మండలంలో అమలు చేసి ఇంకా ఏమైనా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయో గుర్తించి భూభారతి పోర్టల్ లో తగు మార్పులు చేసి తర్వాత జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అమలు చేయటం జరుగుతుందని వివరించారు.
గతంలో గ్రామస్థాయిలో భూసమస్యలను పరిష్కరించేందుకువిఆర్ ఓ,వి ఆర్ఎలు ఉండే వారని ధరణి చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత వి ఆర్ ఓ వ్యవస్థ రద్దు కావటం తో ఆ రోజు నుండి నాలుగున్నర సంవత్సరాలుగా రైతులు భూసమస్యలకి ఎవరికీ చెప్పాలో తెలియక తహసీల్దార్ కార్యాలయం,ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరిగితే మాదగ్గర అధికారాలు లేవని కలెక్టర్ దగ్గరికి వెళ్ళాలి అని చెప్పేవారని అన్నారు.మారుమూల ప్రాంతం నుండి సూర్యాపేటకి రావాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలియజేశారు.భూభారతి చట్టం అమలులోకి రాగానే వెంటనే భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు సూచనలు తయారు చేసారని రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు అధికారాలు వికేంద్రికరణ చేస్తూ ప్రతి గ్రామానికి గ్రామ పాలనాధికారులను నియమించటం జరుగుతుందని తెలిపారు.పాత పాస్ పుస్తకంలో భూమి ఉన్నవారికివిస్తీర్ణం మొత్తం నమోదు కానీ వారు భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారంఅయి వారి పేర్లు రికార్డులలో నమోదు చేసి పాస్ పుస్తకాలు జారీ చేస్తామని తెలిపారు.రైతులు వ్యవసాయం గురించి ఆలోచించాలి కానీ భూమి హక్కులు గురించి ఆలోచించ కూడదని ప్రభుత్వం అన్ని భూసమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం రూపకల్పన చేసారని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ భూ భారతి రైతులకి వరం లాంటిది అని పేర్కొన్నారు.ఒక తెల్ల కాగితం ద్వారా పెద్ద మనుషుల మధ్య కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధికరణ చేయుటకి సాదాబైనామాలద్వారా2020లో దరఖాస్తులు స్వీకరించారు.కానీ ధరణి చట్టం వల్ల అమలు కాలేదు.ఇప్పుడు భూ భారతి ద్వారా సాదాబైనామా ధరఖాస్తులు ఆర్డీఓ క్షేత్ర స్థాయి లో పరిశీలించి న్యాయమైన వాటిని క్రమబద్దికరించి పట్టాదార్ పాస్ పుస్తకాలు జారీ చేస్తారని తెలిపారు.ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అసైన్మెంట్ కమిటీలు వేసి రక్షించటం జరుగుతుందని తెలిపారు. ధరణిలో ఒకరి భూమిపై కోర్ట్ కేసు ఉంటే ఆ సర్వే నెంబర్ అంత నిషేధిత జాబితాలో బ్లాక్ చేయటం జరిగిందని భూ భారతి లో మాత్రం కోర్ట్ వివాదం ఉన్న భూమి మాత్రమే నిషేధిత జాబితాలో ఉంచటంజరుగుతుందని తెలిపారు.వారసత్వం భూములు పట్టా మార్పిడి చేసేటప్పుడు కొంత మంది వారసులు మాత్రమే వచ్చి భూమిని పట్టా చేపించుకునే వాళ్లు అని తర్వాత మిగిలినవారసులు వచ్చి మాకు తెలీయకుండా కొంతమంది మాత్రమే పట్టా చేపించుకున్నారని పిర్యాదు చేస్తే మా పరిధిలో లేదు కోర్ట్ ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ లు చెప్పేవారు.కానీ భూభారతి ద్వారా తహసీల్దార్ వద్ద ఏమైనా తప్పు జరిగితే ఆర్డీఓకి,ఆర్డీఓ వద్ద తప్పు జరిగితే కలెక్టర్ కి అప్పీల్ చేసేలా రెండు అంచేలా అప్పీల్ వ్యవస్థను భూభారతిలో పొందుపర్చారని అన్నారు.రైతులకి పాస్ బుక్స్ ఉంటేనే సంతోషం అని భూభారతి అమలు తర్వాత రెవిన్యూ బృందాలు గ్రామాల వారీగా భూ సమస్యలు పరిశీలించి రైతులకి మేలు జరిగేలా పాస్ పుస్తకాలు జారీ చేయటం జరుగుతుందని తెలి పారు.సమావేశంకి వచ్చిన ప్రతి ఒక్కరు భూ భారతి చట్టం గురించి తెలియని ప్రజలకి చెప్పాలని సూచించారు.అనంతరం అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భూసమస్యలు పరిష్కరించేందుకు సరళంగా,సులభంగా అర్థం అయ్యేలా భూభారతి చట్టం రూపొందించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ధరణి అమలు తర్వాత వి ఆర్ ఓ,వి ఆర్ ఎ లు రద్దు కావటం,తహసీల్దార్ లకి అధికారాలు లేకపోవటంతో చిన్న చిన్న సమస్యలు ఎవరికీ చెప్పాలో తెలియక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని,ప్రతి చిన్న సమస్యకి సూర్యాపేట వచ్చి పిర్యాదు చేయాలంటే చాలా ఇబ్బంది పడ్డారని తెలిపారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థ బలపర్చేందుకు జిల్లాలో 279 మందిగ్రామపాలనాధికారులు రాబోతున్నారనిసమస్యలు గ్రామ స్థాయి లోనే పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు.రిజిస్ట్రేషన్ చేయగానే సర్వే మ్యాప్ ని పాస్ పుస్తకంలో ప్రింట్ ఇస్తారని అన్నారు.భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కరించేలా జూనియర్ అసిస్టెంట్ నుండి కలెక్టర్ వరకు రాష్ట్రస్థాయిలో,జిల్లా స్థాయిలో శిక్షణ నిర్వహించడం జరిగిందని అన్నారు.అవగాహన సదస్సులు కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ పిపిటి ద్వారా భూభారతి చట్టంను రైతులకి క్లుప్తంగా సెక్షన్ లవారీగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, మండల స్పెషల్ అధికారి సతీష్ కుమార్, తహసీల్దార్ సరిత,ఎంపిడిఓ సంజీవ య్య, కోదాడమార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ,ఎడిఎ యల్లయ్య,పిఎసి ఎస్ చైర్మన్లు కొల్లు రామారావు, రాజేష్,పంచాయతీ కార్యదర్శిలు ఉమరాణి,అనిల్ కుమార్,రెవిన్యూ సిబ్బంది,మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై అజయ్ కుమార్,రైతులు మాజీ ప్రజా ప్రతినిధులుతదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు




మద్దూరు ఏప్రిల్ 25(న్యూస్ తెలంగాణ)భూభారతి చట్టంపై రైతుల భూములకు రక్షణ కవచం లాంటిదని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి అన్నారు. శుక్రవారం రోజున దూల్మిట్ట మద్దూరు మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సుకు హాజరై రైతులకు పలు అంశాలు వివరించారు.భూ భారతి ద్వారా రైతుల భూముల సర్వే చేయించి హద్దులు నిర్ణయించి మ్యాపులతో సహా రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ఇస్తారన్నారు దీనివల్ల కబ్జా చేయడానికి అవకాశం ఉండదన్నారు. రైతులు తమ భూములను ఆన్ లైన్ లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు గతంలో ఏమైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని అన్నారు. భూభారతితో పూర్తిస్థాయిలో తహసిల్దార్ వద్దనే పరిష్కారం అవుతాయని తెలిపారు. లేదంటే ఆర్డీవోలను కలెక్టర్లలకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు. భూభారతి ద్వారా చేకూరే ప్రయోజనాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో అవగాహన కల్పించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు హుస్నాబాద్ ఆర్డీవో సమాధానం చెప్పారు.

# పెహల్గాం మృతులకు జర్నలిస్టుల నివాళులు

**కాల్వశ్రీరాంపూర్ ఏప్రిల్ 25: )** కాశ్మీర్ లోని పెహల్గం లో జరిగిన ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమరుల ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి క్యాండిల్ వెలిగించి మౌనం పాటించారు పహర్గం లో టెర్రర్ ఎటాక్ ను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే కాల్వ రామచంద్రారెడ్డి గృహం వరకు క్యాండిల్ ర్యాలీ చేపట్టి ఈ సందర్భంగా ఉగ్ర దాడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.శాం తి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా ఉగ్ర దాడులకు పాల్పడడం అభివృద్ధికి తిలోదకంగా మారుతుందని వారు పేర్కొన్నారు.అమరులైన మృతుల కుటుంబాలు తమ సంతాపాన్ని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సోన్నాయి టెంకం చంద్రమౌళి,రవి కోటేశ్వర్,సిద్ధం సదానదం,బాలే శివ ప్రసాద్,అనంత రెడ్డి,మేకల మల్లేశ్,శ్రీమంతుల కొండల్, గాదర్ల వెంకట్ రాజం,మెట్టు మధు,దుర్గం మల్లేష్,జీలుకర రమేష్,ముస్కు అశోక్,రామగల్ల సురేష్.వడ్లురి రాజేశ్వరరావు,ఒడ్నల అజయ్,బెజ్జల ప్రభాకర్,పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు వ్యాపారులు మద్దతు తెలిపారు.

# అమాయకులపై దాడి మానవత్వాన్ని మంట గలిపింది

**- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అయిత గాని రాంగోపాల్**

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 ( )** అమాయకులపై దాడి మానవత్వాన్ని మంట గలిపిందని కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల నాయకులు ఆయితగాని రాంగోపాల్ అన్నారు. జమ్మూ, కాశ్మీర్లోని పహల్గామ్ ప్రాంతం లో పర్యాటకుల బృందాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన ఉగ్రవాద దాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దాడిలో ఇప్పటి వరకు 25 మందికి పైగా అమా యకులు ప్రాణాలు కోల్పోయిన దురదృష్టకర ఘటన చోటుచేసు కుంది. కుటుంబ సమేతంగా విహారయాత్రకు వెళ్లిన పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడి మానవతా విలువలపై జరిగిన దాడిగా భావించాలి. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. "ఇది మోడీ ప్రభుత్వానికి మరియు వారి నిఘా వ్యవస్థకు ఘోరమైన వైఫల్యానికి నిదర్శనం. దేశ ప్రజల భద్రతను నిర్ధారించాల్సిన కేంద్ర ప్రభుత్వ బాధ్యతను నిర్వర్తించ డంలో ఘోరంగా విఫలమ య్యారు," "ఈ అమానుష ఘటనలో బాధితుల కుటుంబాలకు తక్షణమే న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, భద్రతా వ్యవ స్థను సమీక్షించి మరింత బలోపేతం చేయాలి." అలాగే, "దేశ పౌరుల ప్రాణాలు కేంద్ర ప్రభుత్వానికి ప్రాధాన్యం కావాలి. ప్రజలలో భద్రతపై నమ్మకాన్ని పునరుద్ధించడానికి కేంద్ర ప్రభుత్వం అమాయకులపై జరిగిన ఈ దాడికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. మృతల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల నాయకుల తరపున వారి కుటుంబాలకు తమ

# బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ కూసుమంచి మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్**

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 25 (** ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల' ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆనందంతో జీవిం చారని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొ ంటున్నారన్నారనీ, రైతు బంధు లేక, సమయానికి పింఛన్లు ఇవ్వక అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వము చేసిన అభివృద్ధి పనులే నేడు కంటికి కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయ న్నారు. కాంగ్రెస్ ప్రభుత వ్వము ప్రవేశపెట్టిన పథకాలు ఉచిత పథకాలు కాదని అవి ఉత్త పథకాలే అన్నారు. మండలంలోని కాకుండా రాష్ట్రంలో కూడా ఎక్కడ చూసినా వరి పంటలు ఎండిపోతు న్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వము పట్టించుకున్న పాపాన పోలేద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట ్టకున్నారని అది మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు.